# ఖతార్లో యజమాని(ఉద్యోగం) మార్పు

## కార్మికులకు కీలక సమాచారం

ఖతార్ దేశంలోని కార్మికులందరూ వారి ఒప్పంద కాలంలో ఏ సమయంలోనైనా నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్వోసి) పొందకుండానే ఉద్యోగం మారవచ్చు.

ఎన్వోసిని తొలగింపు కార్మికులందరికి వర్తిస్తుంది, అయితే ఉపాధి కాంట్రాక్ట్ని ముగించడం, ఉద్యోగాలను మారేందుకు నియమాలు విభిన్న కేటగిరీల కార్మికులకు భిన్నంగా ఉంటాయి.

**మీరు 2004 నాటి కార్మిక చట్టం నెంబరు.14 ద్వారా కవర్ అయ్యే ప్రైవేట్ రంగంలో పనిచేస్తుంటే.**

### నేను ఉద్యోగం మారడానికి ఎలాంటి ప్రక్రియను అనుసరించాలి?

1. మీరు ఉద్యోగం మార్పు గురించిన దరఖాస్తును కార్మిక మంత్రిత్వశాఖ (ఎమ్వోఎల్) ఎలక్ట్రానిక్ నోటిఫికేషన్ సిస్టమ్ ద్వారా సబ్మిట్ చేయాలి. మంత్రిత్వశాఖ వెబ్సైట్కు వెళ్లి, "యజమాని(ఉద్యోగం) మారడం" ఫారాన్ని డౌన్లోడ్ చేసుకోండి. మీ గురించి, మీ కొత్త యజమాని గురించి అవసరమైన మొత్తం సమాచారంతో ఫారాన్ని నింపండి, తరువాత దానిపై సంతకం చేయండి. అలానే ఫారంపై సంతకం చేసి, కంపెనీ అధికారిక ముద్ర వేయమని మీ కొత్త యజమానిని అడగండి.
2. పూర్తి చేసి, సంతకం చేసిన ఫారాన్ని ఫోటో తీసుకోండి లేదా స్కాన్ చేయండి, మీ ఖతార్ ఐడి(క్యూఐడి) నెంబరు మరియు మీ మొబైల్ నెంబరు ఉపయోగించి ఎమ్వోఎల్ ఎలక్ట్రానిక్ నోటిఫికేషన్ సిస్టమ్లోనికి లాగిన్ చేయండి. మీరు లాగిన్ చేయడానికి ఉపయోగించే మొబైల్ ఫోన్ నెంబరును మీ క్యూఐడితో లింక్ చేయాలని గుర్తుంచుకోండి. మీరు సిస్టమ్లోనికి ప్రవేశించిన తరువాత, పూర్తి చేసి, సంతకం పెట్టిన "యజమాని(ఉద్యోగం)ని మా" ఫారాన్ని అప్లోడ్ చేయండి.
3. మీరు మీ దరఖాస్తు దాఖలు చేసిన తరువాత, సిస్టమ్ ఈసి (యజమానిని మార్చుకోవడం) నెంబరు జనరేట్ అవుతుంది, ఇది మీ స్క్రీన్ మీద కనిపిస్తుంది. ఈసి నెంబరు చాలా ముఖ్యమైనది, దీనిని ఎక్కడైనా రాసిపెట్టుకోండి, లేదా మీ ఫోన్లో ఫోటో తీసుకోండి.
4. ఉద్యోగం మారడానికి మీ దరఖాస్తుని మంత్రిత్వశాఖ ఆమోదించిన తరువాత, మీ ఉద్యోగాన్ని మారడాన్ని ధృవీకరిస్తూ, అలానే మీ నోటీస్ పీరియడ్ గురించి తెలియజేస్తూ మీరు ఒక ఎస్ఎమ్ఎస్ని అందుకుంటారు. మీ ప్రస్తుత యజమాని, మీ కొత్త యజమాని ఇద్దరూ కూడా ఎస్ఎమ్ఎస్ని పొందుతారు.
   - మీరు ప్రస్తుత యజమాని వద్ద 2 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ సమయం నుంచి పనిచేస్తుంటే, నోటీస్ పీరియడ్ 1 నెలగా ఉంటుంది.
   - మీరు ప్రస్తుత యజమాని వద్ద 2 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ సమయం నుంచి పనిచేస్తున్నట్లయితే, నోటీస్ పీరియడ్ 2 నెలలుగా ఉంటుంది.

   మీ నోటీస్ పీరియడ్ ముగింపు గురించి మంత్రిత్వశాఖ ఎస్ఎమ్ఎస్ ద్వారా తెలియజేస్తుంది. మీరు నోటీస్ పీరియడ్లో మీ ప్రస్తుత యజమాని వద్ద పనిచేయడాన్ని కొనసాగించాలి.
5. మీ నోటీస్ పీరియడ్ ముగిసిన మూడు నెలల్లోపు, మీ కొత్త యజమాని మీ ఉద్యోగ ఒప్పంద వివరాలను ఎమ్వోఎల్ బహుభాషా ఉద్యోగ ఒప్పందం కొరకు డిజిటల్ ప్రమాణీకరణ సిస్టమ్ ద్వారా దాఖలు చేయాల్సి ఉంటుంది. ఇది మీ కొత్త ఉద్యోగ ఒప్పందాన్ని జనరేట్ చేస్తుంది, మీరు, మీ కొత్త యజమాని ఇద్దరూ దీనిపై సంతకం చేయాల్సి ఉంటుంది. మీరిద్దరూ సంతకం చేసిన తరువాత, కొత్త యజమాని దానిని ప్రమాణీకరణ కొరకు ఎమ్వోఎల్ డిజిటల్ ప్లాట్ఫారంపై అప్లోడ్ చేస్తారు. కొత్త యజమాని మీకు విధిగా ఎమ్వోఎల్ ద్వారా ప్రమాణీకరించిన ఒప్పంద ప్రతిని మీకు ఇవ్వాలి. మీరు దానిని ఎమ్వోఎల్ వెబ్సైట్ నుంచి కూడా డౌన్లోడ్ చేసుకోవచ్చు.
6. చివరిగా, మీ కొరకు కొత్త క్యూఐడిని అభ్యర్థించడానికి అంతర్గత మంత్రిత్వశాఖ మెట్రాష్ సర్వీస్లకు వెబ్సైట్కు మీ కొత్త యజమాని లాగిన్ చేస్తాడు. మీ కొత్త యజమాని మీకు విధిగా కొత్త క్యూఐడిని అందించాలి.

## నా ప్రొబెషన్ పీరియడ్లో ఉద్యోగం మారడానికి నేను ఇదే ప్రక్రియను అనుసరించాలా?

మీ యజమానితో అంగీకరించిన ప్రొబేషన్ పీరియడ్కు మీరు లోబడి ఉంటారని మీ ఉద్యోగ ఒప్పందంలో పేర్కొనవచ్చు. అయితే, ఈ ప్రొబేషన్ కాలం విధిగా మీ పని ప్రారంభమైన తేదీ నుంచి ఆరు నెలలు మించరాదు, ఒకే యజమాని వద్ద ఒకటి కంటే ఎక్కువ ప్రొబేషన్ పీరియడ్లకు లోబడి ఉండరాదు.

మీరు దిగువ పేర్కొన్న వాటిని పాటించినట్లయితే ప్రొబేషన్ కాలంలోపు మీరు మీ ఉద్యోగ ఒప్పందాన్ని రద్దు చేయవచ్చు.

- మీ ఉద్యోగం మారడానికి పైన పేర్కొన్న విధంగా, మీ ఉద్యోగాన్ని విడిచిపెట్టాలని మీరు ప్లాన్ చేసుకోవడానికి ఒక నెల ముందు ఎమ్వోఎల్ ఎలక్ట్రానిక్ నోటిఫికేషన్ సిస్టమ్ ద్వారా మీ మీ దరఖాస్తును దాఖలు చేయండి.
- మీ ప్రస్తుత ప్రాథమిక వేతనం రెండు నెలలకు మించకుండా, ప్రస్తుత మరియు కొత్త యజమానులు అంగీకరించిన స్థాయిలో మీ ప్రస్తుత యజమానికి రిక్రూట్మెంట్ ఫీజు మరియు ఒకవైపు విమాన టికెట్ కొంత భాగాన్ని మీ కొత్త యజమాని నష్టపరిహారంగా చెల్లించాలి.
- మీరు ఉద్యోగం మారడానికి మంత్రిత్వశాఖ నుంచి ఆమోదం లభించిన తరువాత, మీరు ఉద్యోగం మార్చుకోవడాన్ని ధృవీకరిస్తూ, అలానే మీ నోటీస్ పీరియడ్ గురించి మీకు నోటిఫై చేస్తూ మీరు ఒక ఎస్ఎమ్ఎస్ని అందుకుంటారు. మీ నోటీస్ పీరియడ్ ముగింపు తేదీని ఎస్ఎమ్ఎస్లో పేర్కొంటారు. మీ ప్రస్తుత యజమానితో మరోవిధంగా అంగీకరిస్తే తప్ప, ముగింపు తేదీ వరకు మీరు మీ ప్రస్తుత యజమానితో పనిచేయడాన్ని కొనసాగించాలి.

## ఎమ్వోఎల్ ఎలక్ట్రానిక్ నోటిఫికేషన్ సిస్టమ్కు సబ్మిట్ చేసిన దరఖాస్తు స్థితిని నేను ఎలా చెక్ చేయగలను?

ఎమ్వోఎల్ఎలక్ట్రానిక్ నోటిఫికేషన్ సిస్టమ్ ఉపయోగించి మీ ఉద్యోగాన్ని మార్చుకోవడానికి మీరు దరఖాస్తుని సబ్మిట్ చేసిన తరువాత, మీరు దిగువ లింక్ ద్వారా దరఖాస్తు స్థితిని తనిఖీ చేయవచ్చు: http://ecai.adlsa.gov.qa/
లాగిన్ చేయడానికి, మీరు మీ క్యూఐడీ నెంబరు మరియు మీ దరఖాస్తుని దాఖలు చేసినప్పుడు ఎమ్వోఎల్ ఎలక్ట్రానిక్ సిస్టమ్ ద్వారా జనరేట్ చేసిన ఈసి నెంబరును జోడించాల్సి ఉంటుంది.

## నా ప్రస్తుత యజమాని వద్ద నేను నోటీస్ పీరియడ్ని పూర్తి చేయకపోతే ఏమి జరుగుతుంది?

మీ నోటీస్ పీరియడ్ ముగియడానికి ముందు, మీరు పనిచేయడాన్ని నిలిపివేయాలని ఎంచుకుంటే, మీరు పనిచేయని నోటీస్ పీరియడ్లోని ప్రతి రోజుకు మీ ప్రస్తుత యజమానికి మీరు చెల్లించాల్సి ఉంటుంది.

దీనిని ప్రోరేటా ప్రాతిపదికన నోటీస్ పీరియడ్లో మిగిలిన కాలానికి మీ ప్రాథమిక వేతనానికి సమానమైన మొత్తంగా లెక్కిస్తారు. ఉదాహరణకు: మీ నోటీస్ పీరియడ్ ముగియడానికి రెండు వారాల ముందు పని ఆపేయాలని మీరు కోరుకున్నట్లయితే, మీ ప్రాథమిక వేతనం నెలకు QAR 1,500 అయితే, మీ ఒప్పందాన్ని చట్టబద్ధంగా రద్దు చేయడానికి మీరు మీ యజమానికి QAR 750 చెల్లించాల్సి ఉంటుంది.

## నా నోటీస్ పీరియడ్ పూర్తి చేయకుండా ఉండేందుకు నేను నా ప్రస్తుత యజమానితో అంగీకరించవచ్చా?

అవును, నోటీస్ పీరియడ్ పూర్తి చేయాల్సిన అవసరం లేదని మీరు, మీ ప్రస్తుత యజమాని అంగీకరించవచ్చు. అటువంటి పరిస్థితుల్లో, ఉద్యోగం మారడానికి దరఖాస్తు చేయడానికి కొరకు మీరు, మీ ప్రస్తుత యజమాని ద్వారా సంతకం చేసిన లేఖను మీరు జతచేయవచ్చు. సంబంధిత చట్టాల ద్వారా పేర్కొన్న నోటీస్ పీరియడ్ని పాటించరాదని మీరు, మీ ప్రస్తుత యజమాని పరస్పరం అంగీకరించినట్లుగా సంతకం చేసిన లేఖ స్పష్టంగా పేర్కొనాలి. నోటీస్ పీరియడ్ని నిర్ధారించేటప్పుడు ఎమ్వోఎల్ పరస్పర ఒప్పందాన్ని పరిగణనలోకి తీసుకుంటుంది.

## యజమానిని మార్చడానికి అయ్యే ఏవైనా అడ్మినిస్ట్రేటివ్ ఖర్చులను నేను నా కొత్త యజమానికి చెల్లించడం లేదా రీఎంబర్స్ చేయాలా?

లేదు, ఉద్యోగం మారే ప్రక్రియ కార్మికులకు ఉచితం. దీనికి అదనంగా, మీరు కొత్త క్యూఐడి జారీ చేయడానికి మీ కొత్త యజమానికి ఏదైనా మొత్తాన్ని చెల్లించడం లేదా రీఎంబర్స్ చేయాల్సిన అవసరం లేదు.

## ఉద్యోగం మారడానికి నేను దరఖాస్తు దాఖలు చేసిన తరువాత నా ప్రస్తుత యజమాని నా క్యూఐడిని రద్దు చేయవచ్చా?

ఎమ్వోఎల్ ఎలక్ట్రానిక్ నోటిఫికేషన్ సిస్టమ్ ద్వారా ఉద్యోగం మారడానికి మీరు మీ దరఖాస్తును దాఖలు చేసిన తరువాత, మీ ప్రస్తుత యజమాని మీ క్యూఐడిని రద్దు చేయలేరు లేదా తప్పుడు పరారీకేసును ఫైల్ చేయలేరు.

## ఉద్యోగం మారడానికి నేను దరఖాస్తు దాఖలు చేయడానికి ముందు నా ప్రస్తుత యజమాని నా క్యూఐడిని రద్దు చేసినట్లయితే నేను ఏమి చేయవచ్చు?

మీ ప్రస్తుత యజమాని మీరు దరఖాస్తుని సబ్మిట్ చేయడానికి ముందు మీ క్యూఐడిని రద్దు చేస్తే, అప్పుడు మీరు ముందుగా ఎమ్వోఎల్ ఫిర్యాదులు మరియు విజిల్బ్లోయర్స్ కొరకు ఏకీకృత ప్లాట్ఫారం ద్వారా లేదా ఎమ్వోఎల్కు వెళ్లడం ద్వారా ఫిర్యాదును సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. మంత్రిత్వశాఖ మీ ఫిర్యాదును సమీక్షించిన తరువాత, మీ క్యూఐడిని తిరిగి యాక్టివేట్ చేయాలని అభ్యర్థిస్తూ కార్మిక సంబంధాల డిపార్ట్మెంట్ హెడ్కి అభ్యర్థిస్తూ సంతకం చేసిన అరబిక్లోని లేఖని మీరు సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. లేఖలో, మీ క్యూఐడిని మీరు తిరిగి ఎందుకు యాక్టివేట్ చేయాలని అభ్యర్థిస్తున్నారనే దానిపై ఒక క్లుప్తమైన వివరణను జోడించాల్సి ఉంటుంది. లేఖలో మీ క్యూఐడి మరియు మొబైల్ నెంబరులను తప్పకుండా పేర్కొనండి సంతకం చేసిన లేఖకు అదనంగా, మీ క్యూఐడి కాపీని, మీ క్యూఐడి రద్దు చేయడం గురించి తెలియజేసే ఎస్ఎమ్ఎస్ మరియు కొత్త ఉద్యోగ ఆఫర్ కాపీని కూడా సబ్మిట్ చేయవచ్చు. మీ రికార్డ్ కొరకు ఈ డాక్యుమెంట్ల కాపీని మీ వద్ద ఉంచుకోవాలని గుర్తుంచుకోండి.

మీ క్యూఐడిని తిరిగి యాక్టివేట్ చేయడానికి ఎమ్వోఎల్ అంతర్గత మంత్రిత్వశాఖతో సమన్వయం నెరుపుతుంది. మీరు మెట్రాష్ ద్వారా మీ క్యూఐడిని స్థితిని తనిఖీ చేయవచ్చు.

మీ క్యూఐడిని తిరిగి యాక్టివేట్ చేసిన తరువాత, ఎమ్వోఎల్ ఎలక్ట్రానిక్ నోటిఫికేషన్ సిస్టమ్ ఉపయోగించి ఉద్యోగం మారడానికి మీరు అప్లై చేయవచ్చు.

## ఉద్యోగం మారడానికి నేను నా అప్లికేషన్ని రద్దు చేయవచ్చా?

మీరు ఉద్యోగం మారడం కొరకు ఎమ్వోఎల్ ఎలక్ట్రానిక్ నోటిఫికేషన్ సిస్టమ్ ద్వారా అప్లికేషన్ సబ్మిట్ చేసి, మీ అప్లికేషన్ ఇంకా సమీక్ష దశలో ఉన్నట్లయితే, మీరు అదే సిస్టమ్ ద్వారా దానిని రద్దు చేయవచ్చు. మీ క్యూఐడి నెంబరు మరియు మీ మొబైల్ నెంబరు ఉపయోగించి ఎమ్వోఎల్ ఎలక్ట్రానిక్ నోటిఫికేషన్ సిస్టమ్ లోనికి లాగిన్ చేయండి.

మంత్రిత్వ శాఖ నుంచి ఆమోదం పొందిన తరువాత మరియు మీ కొత్త ఉద్యోగ ఒప్పందాన్ని ధృవీకరించడానికి ముందు, మీరు ఉద్యోగం మారడానికి మీ దరఖాస్తును మీరు రద్దు చేయాలని అనుకుంటే, మీరు ఎమ్వోఎల్కు రాతపూర్వక అభ్యర్థనను దాఖలు చేయాల్సి ఉంటుంది. మీ దరఖాస్తును రద్దు చేయాలని అభ్యర్థిస్తూ లేబర్ రిలేషన్స్ డిపార్ట్మెంట్ హెడ్కు ఉద్దేశిస్తూ సంతకం చేసిన అరబిక్లో రాసిన లేఖను మీరు సబ్మిట్ చేయాలి. లేఖలో, మీరు మీ దరఖాస్తును ఎందుకు రద్దు చేయమని అభ్యర్థిస్తున్నారనే దానిపై సంక్షిప్త వివరణతో పాటు దరఖాస్తును దాఖలు చేసే సమయంలో ఇచ్చిన ఈసి నెంబరు, మీ క్యూఐడి మరియు మొబైల్ ఫోన్ నెంబరు కాపీని చేర్చాలి.

## నేను యజమానిని మార్చుకుంటే సర్వీస్ ముగింపు ప్రయోజనాలను నేను పొందగలనా?

మీరు కనీసం ఒక్క సంవత్సరం ఉపాధిని పూర్తి చేసి, యజమానిని మార్చుకోవాలని అనుకుంటే, మీ సర్వీస్ ముగింపు ప్రయోజనంతోపాటుగా మీ ఉద్యోగ ఒప్పందంలో పేర్కొన్న ఏదైనా వార్షిక సెలవు మరియు ఇతర ప్రయోజనాలను మీ ప్రస్తుత యజమాని నుంచి పొందే హక్కు మీకు ఉంటుంది.

## నాకు నా వేతనాలను చెల్లించనట్లయితే, ఉద్యోగం మారడానికి నేను ఇంకా నోటీస్ ఇవ్వాలా?

మీ ప్రస్తుత యజమాని అతడి/ఆమె చట్టపరమైన బాధ్యతలు (వేతనాలు చెల్లించడంతో సహా) నెరవేర్చనట్లయితే, అప్పుడు, కార్మిక చట్టంలోని సవరించిన ఆర్టికల్ 51 ప్రకారం ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా మీరు ఉద్యోగాన్ని మారవచ్చు. మీరు ఎమ్వోఎల్ కార్మిక సంబంధాల విభాగంలో ఒక ఫిర్యాదును సబ్మిట్ చేయాలి. మీరు దీనిని మంత్రిత్వశాఖఫిర్యాదులు మరియు విజిల్బ్లోయర్ల కొరకు ఏకీకృత ప్లాట్ఫారం ద్వారా చేయవచ్చు.

మీ బకాయి వేతనాలు, సర్వీస్ ముగింపు గ్రాట్యుటీ (ఏడాది కంటే ఎక్కువ సర్వీస్ తరువాత) మరియు ఏదైనా ప్రోరేటా వార్షిక సెలవు బకాయిని పొందే పూర్తి హక్కు మీకు ఉంటుంది. మీరు ఖతార్ విడిచిపెట్టాలని నిర్ణయించుకుంటే, మీ దేశానికి మీరు తిరిగి వెళ్లిపోవడానికి మీ యజమాని మీ విమాన టిక్కెట్ ఖరీదును భరించాల్సి ఉంటుంది.

## నేను ఖతార్ని విడిచిపెట్టి, కొత్త ఉద్యోగం ప్రారంభించడానికి తిరిగి రావొచ్చా?

మీరు నోటిపికేషన్ ఇవ్వకుండా లేదా మీ నోటీస్ పీరియడ్ పూర్తి చేయకుండా ఖతార్ని విడిచిపెడితే, మీరు ఒక్క సంవత్సరంపాటు ఖతార్లో పనిచేయడానికి తిరిగి రాలేకపోవచ్చు. అటువంటి పరిస్థితిని పరిహరించడానికి, మీరు దిగువ ప్రక్రియను అనుసరించాలి:

మీ ప్రొబెషన్ పీరియడ్లో మీరు ఖతార్ విడిచిపెట్టాలని కోరుకుంటే:

- మీరు ఎమ్వోఎల్ ఎలక్ట్రానిక్ నోటిఫికేషన్ సిస్టమ్ ద్వారా మీ యజమానికి తెలియజేయాలి. నోటీస్ పీరియడ్ని మీ యజమాని అంగీకరించాలి, అయితే ఇది రెండు నెలలు మించి ఉండరాదు.
- మీరు మీ నోటీస్ పీరియడ్ పూర్తి చేయకుండానే, విడిచిపెట్టాలని కోరుకుంటే, మీరు నోటీస్ పీరియడ్లో మిగిలిన కాలానికి మీ ప్రాథమిక వేతనానికి సమానమైన మొత్తాన్ని మీ యజమానికి నష్టపరిహారంగా చెల్లించాలి, ఇది రెండు నెలల ప్రాథమిక వేతనాలను మించరాదు.

మీ ప్రొబెషన్ పీరియడ్తరువాత మీరు ఖతార్ విడిచిపెట్టాలని కోరుకుంటే:

- మీరు యజమాని వద్ద రెండు సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ కాలంగా పనిచేస్తుంటే, మీరు ఉద్యోగ ఒప్పందాన్నిరద్దు చేసుకోవడానికి ఒక నెల ముందు ఎమ్వోఎల్ ఎలక్ట్రానిక్ నోటిఫికేషన్ సిస్టమ్ ద్వారా మీయజమానికి తెలియజేయాలి.
- మీరు యజమాని వద్ద రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలంగా పనిచేస్తున్నట్లయితే, మీరు ఉద్యోగ ఒప్పందాన్నిరద్దు చేసుకోవడానికి రెండు నెలల ముందు ఎమ్వోఎల్ ఎలక్ట్రానిక్ నోటిఫికేషన్ సిస్టమ్ ద్వారా మీయజమానికి తెలియజేయాలి.
- పైన పేర్కొన్న నోటీస్ పీరియడ్ని పాటించకుండానే మీరు ఖతార్ని విడిచిపెట్టాలని కోరుకుంటే, నోటీస్ పీరియడ్ మిగిలిన కాలానికి మీ ప్రాథమిక వేతనానికి సమానమైన మొత్తాన్ని మీరు మీ యజమానికి నష్టపరిహారంగా చెల్లించాలి.

## నా యజమాని నా ఉద్యోగ ఒప్పందాన్ని రద్దు చేయవచ్చా?

అవును, మీ యజమాని కూడా మీ ఉద్యోగ ఒప్పందాన్ని రద్దు చేయవచ్చు.

1. ప్రొబేషన్ పీరియడ్లో, మీరు మీ ఉద్యోగ ఒప్పందంలో పేర్కొన్న 'మీ పని విధులు చేయడానికి సరిపోరు" అని మీ యజమాని భావించినట్లయితే, మీ యజమాని మీ ఒప్పందాన్ని రద్దు చేయవచ్చు, అయితే రద్దు చేయడానికి కనీసం ఒక నెల ముందు విధిగా ఎమ్ప్లాయీ ఎలక్ట్రానిక్ సిస్టమ్ ద్వారా మీకు తెలియజేయాలి.

   ఉద్యోగ ఒప్పందాన్ని రద్దు చేసిన తరువాత, మీరు నివసించే దేశానికి తిరిగి వెళ్లాలని నిర్ణయించుకుంటే, రిటర్న్ విమానం టిక్కెట్లకు అయ్యే ఖర్చులను మీ యజమాని విధిగా కవర్ చేయాలి.

2. ప్రొబేషన్ పీరియడ్ తరువాత, మీ ఉద్యోగ ఒప్పందాన్ని మీ యజమాని తొలగించినట్లయితే, అతడు/ఆమె ఎమ్ప్లాయీ ఎలక్ట్రానిక్ సిస్టమ్ ద్వారా మీకు విధిగా తెలియజేయాలి.
   - మీరు యజమాని వద్ద 2 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ సమయం నుంచి పనిచేస్తుంటే, నోటీస్ పీరియడ్ 1 నెలగా ఉంటుంది.
   - మీరు యజమాని వద్ద 2 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ సమయం నుంచి పనిచేస్తుంటే, నోటీస్ పీరియడ్ 2 నెలలుగా ఉంటుంది.

నోటీస్ పీరియడ్లో మీరు మరియు మీ యజమాని ఉపాధి ఒప్పందం నియమనిబంధనలను విధిగా పాటించాలి.

## నోటీస్ పీరియడ్ పూర్తి చేయకుండానే నా యజమాని నా ఉద్యోగ ఒప్పందాన్ని రద్దు చేయవచ్చా?

యజమాని నోటీస్ పీరియడ్ పాటించకుండా మీ ఒప్పందాన్ని రద్దు చేస్తే, అతడు/ఆమె నోటీస్ పీరియడ్ లేదా నోటీస్ పీరియడ్లో మిగిలిన రోజులకు మీ ప్రాథమిక వేతనానికి సమానమైన నష్టపరిహార మొత్తాన్ని మీకు చెల్లించాలి.

ఉదాహరణకు: మీ ప్రాథమిక వేతనం నెలకు QAR 1,500గా ఉంటే, మీ యజమాని ఒక నెల నోటీస్ పీరియడ్ ముగియడానికి ముందు రెండు వారాలు పనిచేయడాన్ని ఆపాలని కోరితే, ఒప్పందాన్ని చట్టబద్ధంగా రద్దు చేయడానికి మీ యజమాని మీకు QAR 750 చెల్లించాల్సి ఉంటుంది.

## ఉద్యోగ ఒప్పందం రద్దు చేసిన తరువాత, నేను నివసించే దేశానికి నా రిటర్న్ ఫ్లైట్ టిక్కెట్ కొరకు నా యజమాని చెల్లించాల్సి ఉంటుందా?

మీ ఒప్పందం గడువు ముగిసిన తరువాత గరిష్టంగా రెండు వారాల్లోగా మీ నివాస దేశానికి విమాన టికెట్ ఖర్చును భరించడంతో సహా మీ యజమాని మీ స్వదేశానికి తిరిగి పంపే ప్రక్రియలను విధిగా పూర్తి చేయాలి.
దేశాన్ని విడిచిపెట్టడానికి ముందు, మీరు మరో యజమాని(ఉద్యోగం) వద్ద చేరితే, స్వదేశానికి తిరిగి పంపే బాధ్యత కొత్త యజమానిపై ఉంటుంది.

నోటీస్ పీరియడ్ని గౌరవిస్తూనే, మీరు ఒప్పందాన్ని రద్దు చేసుకొని, ఖతార్ని విడిచిపెట్టాలని ప్లాన్ చేసిన సందర్భాల్లో (కార్మిక చట్టంలోని సవరించిన ఆర్టికల్ 51 యొక్క పరిధికి వెలుపల), మీ పూర్తి ఒప్పంద కాలంలో మీరు పూర్తి చేసిన ఉపాధి కాలానికి అనుపాతంలో మీ తిరుగు విమాన టిక్కెట్ ఖర్చులో భాగాన్ని మాత్రమే మీ యజమాని భరిస్తాడు. ఉదాహరణకు: మీరు ఒక సంవత్సరం పనిచేసిన తరువాత మీ రెండు సంవత్సరాల ఉపాధి ఒప్పందాన్ని మీరు రద్దు చేస్తే, మీ తిరిగి విమాన టిక్కెట్కు అయ్యే మొత్తం ఖర్చులో సగాన్ని మీ యజమాని భరిస్తాడు.

## ప్రత్యేక చట్టాల ద్వారా కవర్ అయ్యే కార్మికులు

### ఇంటి పని చేసే కార్మికులను తొలగించడానికి మరియు ఉద్యోగాలు మారడానికి నిబంధనలు ఏమిటి?

2004 నాటి కార్మిక చట్టం నెంబరు 14 ప్రకారం, గృహ కార్మికుల ఉద్యోగాలను తొలగించడం మరియు మార్చడానికి నిబంధనలు ప్రైవేట్ రంగంలోని కార్మికులకు ఒకేవిధంగా ఉంటాయి. ఈ నియమాలను ప్రతిబింబించే గృహ కార్మికుల కొరకు అప్డేట్ చేసిన ప్రామాణిక ఉపాధి ఒప్పందాన్ని స్వీకరించారు. అయితే, ఇంటి పనులు చేసే కార్మికుల కొరకు ప్రొబేషన్ పీరియడ్ 3 నెలలు మించరాదని గుర్తుంచుకోండి. దీనికి అదనంగా, గృహ కార్మికుడికి ఒకే యజమానితో ఒక ప్రొబేషన్ వ్యవధిని మాత్రమే ఉంటుంది.

కార్మికుడు, ఉపాధి ఒప్పందంలో పేర్కొన్న లేదా ఇంటి పనులు చేసే కార్మికులపై 2017 నాటి కార్మిక చట్టం 15 యొక్క ఆర్టికల్స్ 11 మరియు 16లో వివరించిన బాధ్యతలకు కట్టుబడి ఉండకపోతే, ఇంటి పనివారి యజమానులు ఎలాంటి నోటీస్ లేకుండా ఉద్యోగ ఒప్పందాన్ని ఏకపక్షంగా మరియు తొలగించిన సంవత్సరానికి సర్వీస్ ముగింపు గ్రాట్యుటీని మంజూరు చేయకుండానే రద్దు చేయవచ్చు.

దీనికి అదనంగా, ఇంటి పనులుచేసే కార్మికుల కొరకు కార్మిక చట్టం 15లోని ఆర్టికల్ 17లో పేర్కొన్న సందర్భాల్లో, ఇంటి పనిచేసే కార్మికులు ఒప్పంద కాలంలో ఎప్పుడైనా తమ ఉపాధి ఒప్పందాన్ని ఎలాంటి నోటీస్ లేకుండా ఏకపక్షంగా రద్దు చేసుకోవచ్చు, సర్వీస్ గ్రాట్యుటీని ముగించే హక్కు, ప్రో రేటా వార్షిక లీవ్ బకాయిలు అదేవిధంగా అతడు/ఆమె పుట్టిన దేశానికి తిరిగి వెళ్లేందుకు విమాన టికెట్ని పొందవచ్చు.

### వ్యవసాయ మరియు పశువులు మేపే కార్మికులు, మరియు మత్స్యకారులను తొలగించడానికి మరియు ఉద్యోగాలు మారడానికి నిబంధనలు ఏమిటి?

2004 నాటి కార్మిక చట్టం నెంబరు 14 ప్రకారం, వ్యవసాయ మరియు పశువులు మేపే కార్మికులు, మరియు మత్స్యకారులను ఉద్యోగాల నుంచి తొలగించడం మరియు మార్చడానికి నిబంధనలు ప్రైవేట్ రంగంలోని కార్మికులకు ఒకేవిధంగా ఉంటాయి.

మీకు మరిన్ని వివరాలు అవసరం అయితే, వ్యవసాయం మరియు పశువులు మేపే కార్మికులకు 2014 నాటి కార్మిక చట్టం నెంబరు 14 కొన్ని నిబంధనలు వర్తించడంపై 2012 నాటి మంత్రుల మండలి తీర్మానం నెంబరు 17ని పరిశీలించండి.

## నా ప్రస్తుత యజమాని మరో యజమాని వద్దకు వెళ్లకుండా నన్ను నిరోధిస్తే లేదా నాకు మరింత సమాచారం అవసరమైతే నేను ఏమి చేయాలి?

మీ ప్రస్తుత యజమాని మిమ్మల్ని ఉద్యోగం మార్చకుండా అన్యాయంగా నిరోధిస్తున్నట్లుగా మీరు భావించినా లేదా మీకు మరింత సమాచారం అవసరం అయితే, కార్మిక మంత్రిత్వశాఖ యొక్క కార్మిక సంబంధాల విభాగం హాట్లైన్ (40288101) ద్వారా, ఇమెయిల్ info@mol.gov.qa) ద్వారా సంప్రదించండి, లేదా మా ఆఫీసులను సందర్శించండి. మంత్రిత్వశాఖకు ఫిర్యాదును దాఖలు చేయడానికి మీరు ఫిర్యాదులు మరియు విజిల్ బ్లోయర్ల కొరకు ఏకీకృత ప్లాట్ఫారం కూడా ఉపయోగించవచ్చు.